ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# ఉత్తరాంధ్ర బాలల కథాసాహిత్యంలో మానవత్వవిలువలు

పట్నాన ధర్మారావు[1]
పరిశోధక విద్యార్థి,
తెలుగుశాఖ,
ఆంధ్ర విశ్వవిద్యాలయం,
విశాఖపట్నం

పర్యవేక్షకులు[2]
ప్రొఫెసర్ జర్రా అప్పారావు
తెలుగు శాఖ, (విభాగాధిపతి)
ఆంధ్ర విశ్వవిద్యాలయం,
విశాఖపట్నం.

Received: 15/08/2026
Article Accepted: 15/09/2026
Published Online: 18/09/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.203

వ్యాస సంగ్రహం :

ప్రపంచంలో ప్రతి వస్తువు, ప్రతి పదార్థము వాటి విలువలను కలిగి ఉంటాయి. సృష్టిలో విలువ లేనిది ఏదీ లేదు. చిన్న గడ్డి పోచ సైతం పశువుల మేతగా సహకరించి పాల ఉత్పత్తిలో సహకరిస్తుంది. కానీ దురదృష్టవశాత్తు ఆధునిక మానవుడు విలువలను కోల్పోయి జంతువుల కన్నా హీనంగా జీవిస్తున్నాడు. ఆకలయ్యే వానికి ఎంతో రుచికరమైన పదార్థాలు చూపిస్తే ఆకలి తీరుతుందా? దాహమేసే వాడికి చాలా రుచికరమైన ద్రవాలను చూపితే దాహం తీరుతుందా? కనుక నేటి ఆధునిక సమాజంలోని భావి భారత పౌరులలో మానవత్వ విలువలు పెంపొందించే ఉద్దేశంతో ఉత్తరాంధ్ర బాల సాహితీమూర్తులు అనేక కథలను రాసి పిల్లల్లో మానవత్వ భావాలను నాటుతున్నారు. అటువంటి ఉత్తరాంధ్ర బాల కథాసాహిత్యంలోని మానవత్వ విలువలు పెంపొందించే కథలను పరిశోధనా వ్యాసం నిడివి దృష్ట్యా కొన్ని కథలను ఈ వ్యాసంలో వివరిస్తున్నాను.

ముఖ్య పదాలు: సృష్టి,మానవత్వ విలువలు,ఆధునిక సమాజం,ఆత్మ చైతన్యము,స్వవిషయం,చైతన్యం, సేవాగుణం,స్వార్థజీవి, క్రూరమృగాలు, నిబద్ధత, శ్రమించే తత్త్వం,మానవ ధర్మం,ప్రవర్తనా శైలి, వ్యవహార శైలి

## ఉపోద్ఘాతం :

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఒక మనిషి తన తోటి మనుషులతో, సమాజంతో, ప్రకృతితో ఎలా ప్రవర్తించాలో నిర్దేశించే ఉన్నతమైన సూత్రాలు కలయిక మానవత్వం అనే భావనగా నిర్దేశించవచ్చు. సమాజంలో కేవలం జీవించడం కాకుండా, ఒక మంచి మనిషిగా జీవించడమే మానవతా విలువల సారాంశం. తోటి మనుషుల పట్ల దయ, కరుణ, ప్రేమ, సహాయపడే గుణాన్ని కలిగి ఉండటమే మానవత్వం. మానవతా విలువలలో ముఖ్యమైన అంశాలుగా కరుణ/దయ (Compassion), నిజాయితీ (Honesty), గౌరవం (Respect), బాధ్యత (Responsibility), శాంతి (Peace) మొదలైన వాటిని చెప్పవచ్చు. అంతటి గొప్పదైన మానవత్వ విలువలను నేటి సమాజం తమ పిల్లలకు అందివ్వడం పోయి మార్కులు,ర్యాంకులు కోసం పరుగెత్తునట్లు చేస్తున్నారు. నేటి తరం పిల్లలందరూ ఆటోమేటెడ్ మెషిన్‌ల మాదిరి, ప్రాణం కలిగిన రోబోల మాదిరి జీవనం సాగించేలా పెద్దవాళ్లు చేయడం సమాజం ఆలోచించవలసిన విషయంగా చెప్పుకోవచ్చనని భావిస్తున్నాను.

విశ్వములోని మానవతా ధర్మము :

విశ్వమంతా ఒక నైతిక ధర్మానికి లోబడి ఉంది. జాగ్రత్తగా పరిశీలించి చూస్తే ఈ విశ్వములోని ప్రతి ప్రాణి, ప్రతి వస్తువు అధిగమించడానికి సాధ్యము కాని ఒక నియమానికి లోబడి ఉందని అర్థమవుతుంది. భగవంతుని ఈ విశాల సృష్టిలో ప్రతిదానికి ఒక ప్రయోజనము ఉంది. ప్రతీది తన నియమాలను అతిక్రమింపక, తనకు నిర్దేశించిన ధర్మ పరిధిలో చరించినప్పుడే ఈ విశ్వములో సయోధ్య, శాంతి వెల్లివిరిసి భగవంతుని సృష్టికి ప్రయోజనము, పరిపూర్ణత్వం చేకూరుతుంది. భగవంతుడు మానవుణ్ణి తనకు ప్రతిరూపంగా సృష్టించాడని అంటారు. అంటే కొంతవరకైనా దివ్యలక్షణాలు మానవునిలో ఉంటాయని అనుకోవచ్చు. అసలు దివ్యత్వమేమిటని ఆలోచిస్తే పరిపూర్ణత్వమే దివ్యత్వమని గోచరిస్తుంది. మానవునికి భగవంతుడిచ్చిన రెండు పరికరాలు- బుద్ధి,వివేకము. మానవుడు మంచి ఏదో, చెడు ఏదో తన వివేకం ఉపయోగించి, తన ప్రవర్తనకు కొంత నిగ్రహం ఏర్పరచుకొని తన స్థాయిని దివ్య చైతన్య స్థాయికి పెంచుకోగలుగుతాడు.పశుపక్ష్యాదులకు మానవులకు ఉన్నంత ఆత్మ చైతన్యము లేదు. అవి కేవలం ఇంద్రియ ప్రేరితాలై చరిస్తూ ఉంటాయి. కానీ మానవుడు అలా కాదు. వివేకంతో తన ప్రవర్తనను సరిదిద్దుకోగలడు. సహజ జంతు ప్రవర్తనను అణచుకోగలడు. పశుత్వము నుండి మానవత్వము, మానవత్వము నుండి దివ్యత్వము ఈ విధమైన భగవత్ సృష్టికి గల సహజ పరిణామ సోపానము.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మానవ ప్రవర్తనను తీర్చిదిద్దడానికి శాస్త్రాలు కొన్ని నియమాలను అందించాయి. వాటినే ధర్మ సూత్రాలు అన్నారు. వీటిని నిర్లక్ష్యం చేయకుండా అనుసరించినప్పుడే మానవులమని చెప్పుకోవడానికి అర్హత ఉంటుంది. అప్పుడే భగవంతుని సృష్టిలో ఇమిడియున్న నైతిక బంధానికి, మానవత్వ విలువలకు లోబడి ఉన్నామని చెప్పుకోగలము. ధర్మ శాస్త్రాల యందు క్రోడీకరించిన నైతిక సూత్రాలన్నింటినీ కుదించి అయిదు మౌలిక విలువలుగా చెప్పవచ్చు. అవి 1. సత్యము 2. ధర్మము 3. శాంతి 4. ప్రేమ 5. అహింస. మానవతా విలువలు లేని మానవుడు ఆకార మానవుడే కానీ ఆచార మానవుడు కాదు. మానవత్వము యొక్క ప్రాధాన్యత, ప్రత్యేకత ఇట్టి విలువలపై ఆధారపడి ఉంటుంది. మానవ జన్మ సార్ధకత చేసి గుర్తింపునిస్తాయి. మానవ జన్మకు విముక్తిని కలిగిస్తాయి. ఇప్పుడు ఉత్తరాంధ్ర బాలసాహిత్యవేత్తలు కలం నుంచి జాలువారిన మానవత్వ విలువలను తెలిపే కొన్ని కథాంశాలను ఇక్కడ తెలియజేస్తున్నాను.

పరిమళించిన మానవత్వం:

విజయనగరానికి చెందిన కె.కె.రఘునందన రాసిన 'వింత చిట్కా' కథాసంపుటిలోని 'పరిమళించిన మానవత్వం' కథను పరిశీలిద్దాం.జమీందారు పద్మభూషణుడు తీవ్రంగా జబ్బుపడగా, ఆ జబ్బు చర్మ సంబంధ కుష్టు వ్యాధి అని తెలిసి జమీందారు పరివారం ప్రభు భక్తిని విస్మరించి వెళ్ళిపోతారు. విషయాన్ని గమనించిన కుళిందుడనే బిచ్చగాడు తన బాధ్యత కాకపోయినప్పటికీ మానవత్వంతో జమీందారుకు సహాయాన్ని అందిస్తాడు. జమీందారుడు అదృష్టమో, కుళిందుడి చేతిచలవనో, మందుల యొక్క పూర్తి ప్రభావమో కానీ జమీందారు ఆరోగ్యం కుదుట పడుతుంది. వరహాచారి అనే వైద్యుడు చెప్పినది చెప్పిన విధంగా చేయడం వల్లనే ఏమో జమీందారు పూర్తి ఆరోగ్యవంతుడవుతాడు. నిజాన్ని తెలుసుకొన్న జమీందారు పనివాళ్లను ఏమీ అనకుండా తనకు ఇంతకాలం సేవ చేసినందుకుగానూ కుళిందుడును దత్తత తీసుకొని ఆస్తికి వారసుడ్ని చేస్తాడు.

సరైన దృష్టాంతాన్ని/ దృశ్యాన్ని చూపినప్పుడు పిల్లల్లో మార్పు తప్పక వస్తుందని ఈ కథ రుజువు చేసింది. పక్క వారికి సహాయం అందించడమనే విషయంలో కథనం నడిచినా ఏ విషయంలోనైనా/ సందర్భంలోనైనా చేయాలనే తపనతో కార్యాన్ని చేయదలిస్తే సత్ఫలితాలు తప్పక పొందవచ్చుననే విజ్ఞానాన్ని ఈ కథ ద్వారా నేర్చుకోగలమని రచయిత తెలిపారు. చిన్నతనంలో నిశ్చలంగా ఒక దగ్గర ఉండడం తక్కువగానూ, ఆట పాటల వ్యవహారాలలో ఆసక్తి ఎక్కువగానూ

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఉంటుంది. సమాజంలో నివసించే వారందరికీ తోటివారిపై కొంత బాధ్యత, వారు ఏం చేస్తున్నారనే గమనింపు, సేవా గుణం ఉండాలి. ఇలాంటి లక్షణాలు చిన్నతనం నుండి అలవర్చుకోవాలి. బాగా కష్టపడి చదవలేని వారిని హేళన చేయకుండా మెరుగైన విద్యార్థులు వారందరికీ కొంత సహాయపడాలి. బాగా కష్టపడి ఎవరికి వారు ఎదగడం అనేది స్వవిషయం. అలా కాకుండా చుట్టూ ఉన్న వారు కష్టాలకు చలించి ముందుకు వెళ్లడం మరో ఎత్తు. సరిగా అటువంటి స్పందనను ఇతరులలో కూడా కలిగించి అందరూ కలిసి వేరొకరి బాధను, కష్టాలను, ఆపదలను తొలగించవచ్చుననే చైతన్యం వారి ఆలోచనల్లో కల్గించడం ఒక ఉత్తమ పనిగా భావించవచ్చు.

"జమీందారుడు కుష్టు రోగంతో బాధపడుతున్న తరుణంలో నౌకర్లందరూ విడిచివెళ్లిన క్షణం కుళిందుడు మనసులో మానవత్వం వెల్లివిరిసింది. తాను చేసేది భిక్షక వృతిఅయినప్పటికీ వరహాచారి దగ్గర నుండి మందులు తెచ్చి జబ్బు నయం చేయడంలో తీరుని గమనించి 'అయ్యగారూ! నిజానికి మీ వ్యాధి తీవ్రమయిందే! ఇది అంటువ్యాధనీ, తమకెక్కడ అంటుకుంటుందోనని ప్రభుభక్తిని విస్మరించి మిమ్మల్ని రోగగ్రస్తులుగా వదిలేశారు మీ నౌకర్లు. కానీ ఇతగాడలా కాక, తన బాధ్యత కాకపోయినా, మానవత్వమెరిగి అన్నిటికి ఎదురునిలిచి మీకు శుశ్రూష చేసాడు"□□. చైతన్యం, సేవాగుణం అనేది ఎక్కడో ఒకచోట, ఏదో ఒక సందర్భంలో ఒకరిలో రగిలితే దాన్ని అందరితో చర్చించడం సామాజిక సేవా మార్గం వైపు మళ్ళించడమే అవుతుంది. అలాంటి ఒక ప్రయత్నమే పై మాటల్లో ఉంది.

స్వార్థజీవి :

విజయనగరం జిల్లా పార్వతీపురంలో ఉన్న ప్రసిద్ధ బాల సాహిత్య వేత్త బి.వి. పట్నాయక్ రచించిన 'పిల్లకోతి సింగారం - తల్లి కోతి మమకారం' కథాసంపుటిలోని 'స్వార్థజీవి' కథను పరిశీలిద్దాం.ర్ప్యయాంలో వర్షాలు కురవక కరువు తాండవిస్తున్న తరుణంలో రాజా విక్రమకేతుడు దృష్టిలోకి మరో సమస్య వచ్చి పడుతుంది. అడవి మృగాలు అడవిలో ఎక్కువగా సంచరించడం వలన అడవుల వైపు ప్రజలెవరూ వెళ్ళడానికి సాహసం చేయరు. అడవి జంతువుల తాకిడిని తగ్గించడానికి రాజు మంత్రి సహాయంతో అడవికి వెళ్తాడు. అడవిలోకి ప్రవేశించగానే ఒక సింహం మీదికి దుముకుతున్నట్లు కనిపించడంతో బాణం వేస్తాడు. వెంటనే దగ్గరకి వెళ్లి చూస్తే అది రాతి విగ్రహమని తెలుస్తుంది. మరి కొంతసేపటికి చిరుతపులి అనుకొని బాణం వేస్తే అదికూడా విగ్రహమేనని గ్రహిస్తారు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

రాజు పరివారమంతా నిశ్శబ్దపు అడవిలోరాళ్ళు కొట్టే శబ్దం విని ఆ దిశగా ప్రయాణించి, రంగులు వేస్తున్న శిల్పిని ఎందుకు ఇదంతా చేస్తున్నావని రాజు అడుగుతాడు.

రాజ్యాల్లో వర్షాలు కురవకపోవడానికి కారణం అంతరించిపోతున్న వృక్ష సంపద అని తెలుసుకున్నాను. ఒకప్పుడు అడవుల్లో క్రూరమృగాలు నివసించి ఉండటం వల్ల అడవుల్ని నరకడానికి ప్రజలెవరూ సాహసించే వారు కాదు. కానీ ఇప్పటి ప్రజలు క్రూరమృగాల సంచారం లేదని గ్రహించి తమ ఇష్టానుసారం చెట్లను జంతుజాలాన్ని భక్షించేవాళ్ళు అవుతున్నారు. అందువలనే ఈ వృక్ష సంపదను రక్షించే ఉద్దేశంతో, ర్ప్యయాంలో కరువు పోవాŕనే ఆకాంక్షతో సజీవ రూప జంతుజాల విగ్రహాలను చెక్కుతున్నాడు. ఇవి నిజమైన జంతువులుగా ప్రజలు భావిస్తున్నారు. అడవి సమీపానికి రావడానికే భయపడుతున్నారు. ప్రజల తాకిడి తగ్గితే చెట్టు చేమ పెరిగి అడవులు వృద్ధి చెందుతాయి అని అసలు విషయాన్ని చెప్పగా రాజుకు అంతా అవగతమై శిల్పిని మెచ్చుకొని వెళ్ళిపోతాడు.

ఇతరులను ఆదుకోవడమే ధన్యత :

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో నివసిస్తున్న ప్రసిద్ధ బాలసాహిత్య మూర్తి ఎన్.వి.ఆర్. సత్యనారాయణ మూర్తి రచించిన 'కొండంత ధైర్యం' కథాసంపుటిలోని 'ఇతరులను ఆదుకోవడమే ధన్యత' అనే కథను పరిశీలిద్దాం. హుద్‌హుద్ తుఫాను బాధితుల కోసం విరాళాలు సేకరించడానికి తొమ్మిదో తరగతి చదువుతున్న నాని, భాను, రవి, ముఖేష్, సత్కార్‌లు పూనుకొంటారు. రోజు స్కూల్ అయిపోయిన తర్వాత సాయంత్రం నుండి తొమ్మిది గంటల వరకు గ్రామంలో తిరుగుతూ 10,000 రూపాయలు సేకరిస్తారు. ఊరిలో కూడా కరెంటు స్తంభాలు విరిగి కరెంటు లేక మిల్లులన్నీ మూతపడతాయి. భాను ఇంటి పక్కనే ఉన్న మిల్లులో పనిచేసే గోవిందు పనిలేక ఇంట్లో దరిద్రం అనుభవిస్తూ ఉంటాడు. వచ్చిన మొత్తంలో నుంచి మూడువేల రూపాయలు గోవిందుకు ఇస్తే బాగుంటుందనే నిర్ణయాన్ని ప్రకటిస్తాడు భాను. అయిదుగురు వెళ్లి గోవిందుకు సహాయమందించి మిగిలిన మొత్తాన్ని తుఫాను బాధితుల కొరకు పంపిస్తారు.

ఈ కథ పూర్తిగా పిల్లల పాత్రలతో సమ్మిళితమై కష్టాలలో ఉన్నవారికి ఏ విధమైన సహాయమందించగలమో, ఏ పని చేసినా పూర్తి అవగాహన, నిబద్ధత, శ్రమించే తత్త్వం, ఎదుటివారి కష్టాన్ని గుర్తించే గుణం మొదలైనవన్నింటినీ వివరిస్తుంది. ఇంట్లో ఉండే కుటుంబ సభ్యుల ప్రవర్తన

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఆధారంగానే మనందరిలో కూడా అటువంటి లక్షణాలు వస్తాయని చెప్పడంలో సందేహం ఎంత మాత్రం లేదు. కష్టాలు అనునవి, ప్రకృతి వైపరీత్యాలు అనునవి ఎప్పుడూ ఎవరికినీ చెప్పి రావు. కాబట్టి ఎదుటివారి కష్టంలో చేతనైనంత సహాయం అందించడం ద్వారా మనుషులలో మానవత్వం ఇంకా బతికే ఉందని ఋజువుచేయవచ్చునని రచయిత ఈ కథ ద్వారా ఆశించారు. 'ధనమేరా అన్నింటికి మూలం. ఆ ధనము విలువ తెలుసుకొనుటె మానవ ధర్మం' అన్న పెద్దల మాటల్లో అంతర్యం పిల్లల కథ ద్వారా అవగాహన కల్పించారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కొన్ని దేశ కుటుంబాలు పూర్తిగా రోడ్డున పడే ప్రమాదం ఉంది. అలాంటి రక్షించాలనే తపన ప్రజలందరిలో ఎంతో కొంత శాతం ఉంటుంది. అలాంటప్పుడు అందరూ ఒక మాటపై నిలబడి ఏదో ఒక రూపంలో సహాయమందించే దయా గుణం నేటి తరం పిల్లల్లో అలవర్చాలి అనే భావనను ప్రవేశపెట్టారు.

లోకజ్ఞానం :

విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రసిద్ధ బాలసాహిత్యవేత్త ఆకుల చంద్రశేఖర రావు బాలబాట మాసపత్రిక నవంబరు సంచికలో రచించిన 'లోకజ్ఞానం' కథను పరిశీలిద్దాం. విద్యాశ్రమ శాస్త్రి అనే గురువు హరీశు అనే శిష్యుణ్ణి తన అన్నల ఎదుట పాఠాలు చదువకుండా మొద్దులాగా మారుతున్నాడని తిడుతుంటాడు. కాలం గడచి పోతున్నా హరీశులో మార్పు ఉండదు. చదువులు పూర్తియ్యాక బ్రతుకు తెరువు కోసం పరమేశు,జగదీశు, హరీశు భవానిపట్నం బయలుదేరతాడు. మార్గమధ్యంలో పొరిగింటి చంద్రయ్య వాళ్లకు తన గాడిదనిచ్చి సహాయ పడతాడు. కొంత దూరం పోయాక కొండ వాగు ఎత్తుగా ఉండటంతో పరమేశు, జగదీశులను గాడిద కింద పడవేస్తుంది. గాడిదను వెనుక నుంచి కొట్టే ప్రయత్నం పరమేశు చేయగా గాడిద గిట్టల ప్రతాపం చూపిస్తుంది. తర్వాత జగదీశు ,హరీశు ప్రయాణిస్తున్న మార్గ మధ్యంలో కొందరు దొంగలు తగవులాడుతుండగా తగవు తీర్చుటకు జగదీశు కిందికి దిగిపోతుండగా రాజభటులు గమనించి చెరసాలలో పడవేస్తారు.చిన్నవాడైన హరీశు తనకున్న లోకజ్ఞానంతో రాజు కొలువులో తెలివికి తగ్గ ఉద్యోగం సాధిస్తాడు. జంతువులపై తన కంటే కింద స్థాయి ఉద్యోగులపై ఎల్లప్పుడూ హరీశు ప్రియ భాషణం చేస్తూ చక్కని జీవితాన్ని కొనసాగిస్తాడు. గురువైన విద్యాశ్రమ శాస్త్రి విషయం తెలుసుకొని తన బోధనలో మార్పులను చేసుకుంటాడు.

'ప్రియ వాక్య ప్రదానేన సర్వే తుష్యంతి జంతవః।

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

తస్మాత్ తదేవ దాతవ్యం వచనే కా దరిద్రతా॥

అంటే ప్రియమైన మాటలకు అందరూ సంతోషపడతారు. కాబట్టి అలానే మాట్లాడాలి. ధనానికి దరిద్రముంటుంది కానీ మృదువుగా మంచిగా మాట్లాడే మాటలకు దారిద్య్రమేముంది అని చెప్పవచ్చు. తల్లి గర్భంలో చేరిన నాటికి పుట్టబోయే బిడ్డ గమ్యం నిశ్చయమవుతుంది. భవిష్యత్తులో ఏమికావాలో నేడు చేసిన కార్యాల ఫలితం నిర్ణయిస్తుంది. లోకంలో బ్రతికేతీరు, మాట్లాడే తీరు, సరైన ప్రవర్తనా శైలి, వ్యవహార శైలి మొదలైనవన్నీ అనుభవం కలిగిన పెద్దలు బాల్యదశలోని పిల్లలకు తెలియజేయాలి.

విజ్ఞత :

విజయనగరం జిల్లాకు చెందిన ప్రముఖ బాల సాహిత్య వేత్త అయిన దూరి వెంకటరావు రచించిన 'తేలుకుట్టిన దొంగ' కథాసంపుటిలోని 'విజ్ఞత' కథను పరిశీలిద్దాం. అడవిలో పులుల్ని వేటాడడానికి మహారాజు తన సైన్యంతో అడవికి బయలుదేరుతాడు. తోడుగా వచ్చిన సైన్యం నాలుగు దిక్కులా వ్యాపిస్తారు. మధ్యాహ్నం సమయం కావడంతో రాజుకు దాహం వేసి నీళ్ళు అడగగా దగ్గరలో ఎవరూ ఉండరు. కనుచూపు మేరలో గుడి కనిపిస్తుంది. వెంటనే బయలుదేరి గుడి దగ్గరకు వెళ్లి చూడగా తలుపులు మూసి ఉంటాయి. దాహంతో ఉన్న నాకు దప్పిక తీర్చండని రాజు కోరతాడు. అధికారాన్ని ప్రదర్శిస్తూ. లోపల నుంచి నువ్వు విడిచి పెట్టవలసినవన్నీ అక్కడ వదిలేసి తలుపులు తోయి తెరుచుకుంటాయని అశరీర వాణి పలుకుతుంది. పాదరక్షలవె®పు, ఒంటిపై ధరించిన ఆభరణాలు, విలువైన వస్తువులు, కత్తి విడిచినప్పటికీ గుడి తలుపులు తెరుచుకోవు. మళ్ళీ అదే అశరీరవాణి. కాసేపు ఆగాక రాజు ఒక సామాన్య మానవుని వలె, ఎటువంటి గర్వం లేకుండా దయతో దాహం తీర్చమని కోరిన వెంటనే తలుపులు తెరుచుకుంటాయి. రాజు అహంకారం తొలగిపోతుంది.

మనిషి తాను ఎంత గొప్పవాడినో అన్న భావన అహంకారం. అటువంటి అహంకారం ఉన్నవాడు ఎదుటి వారిని గౌరవించడు. భగవంతుని సృష్టిలో వ్యవహార జ్ఞానం కలిగిన ఆలోచన, విచక్షణా శక్తి కల్గిన జీవరాశి మానవుడు మాత్రమే. భగవంతుడు సంకల్పం ద్వారానే మనిషి జన్మ ఉంటుంది అనేది మరచిపోయి చాలామంది దేవ దేవుళ్ళ మీద నిందలు, అభాండాలు వేసి తాను దైవం కంటే గొప్పవాడినని అందరి ఎదుట పలుకుతుంటారు. తాను ఎంత వాడో మరచిపోయి పెద్ద వారితో పొరపాటుగా ప్రవర్తించడమే అహంకార ఫలితం. అహంకారం మనిషిని చివరికి నాశనం చేస్తుంది. ఎంత

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఎదిగినా ఒదిగి ఉండడం గొప్పతనం. మనిషిలో ఉండకూడని చెడు లక్షణాలు గూర్చి వేమన ఈ విధంగా చెబుతున్నారు.

"మత్సరంబు మదము, మమకారమనియెడి
వ్యసనములను తగిలి మసల బోక
పరులకు నుపకరించి పరము నమ్మికనుండ
విశ్వదాభిరామ వినురవేమ!"

ఈర్ష్య, అహంకారం, స్వార్థం - మనిషిలో ఉండకూడని చెడు లక్షణాలు. వీటిని చిన్ననాటి నుంచే తెలియకుండానే వ్యక్తులలో అలవాటవుతాయి. ఈ లక్షణాలను గుర్తించి, వాటి నుంచి బయట పడేందుకు ప్రయత్నం చేయాలి. ఇవి నిజంగా చెడు వ్యసనాలు చెడు అలవాట్లను దగ్గరకు రానీయకుండా వాటిని దూరంగా ఉంచాలి. "పరోపకారార్థ మిదం శరీరం" అనే ఆర్యోక్తిని అనుసరించి ఆధునిక సమాజంలో ఉరుకులు పరుగుల జీవితంలో ఒకరి గురించి మరొకరు పట్టించుకోకపోవడానికి కారణం చిన్నతనంలో మానవత్వపు విలువలు, మానవత్వం యొక్క గుణశీలతని అంది పుచ్చుకోకపోవడమే అని విశ్వసిస్తున్నట్టు చెప్పవచ్చు. మానవత్వ విలువలు అనేవి ఎల్లప్పుడూ సమాజంలో ఒకరికొకరు సహాయం అందించుకుంటూ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. మనకెంత డబ్బు ఉన్నా, లేకున్నా ఎదుటి వారి బాధని తీర్చగలిగే స్థితి ఉంటే తప్పకుండా సహాయపడాలి.

ముగింపు;

మానవత్వం లేనివాడు ఎంత డబ్బున్నా పేదవాడే. మంచి మనసు, నిజాయితీ ఉన్న పేదవాడెపుడూ ధనవంతుడే. నేటి సమాజంలో దీనులెందరో ఆకలి బాధతో దొరకని పనితో నికృష్టమైన జీవితాలను మన పక్కనే గడుపుతుంటారు. ఎంత ఉన్నా డబ్బు విషయంలో ఎంతో కఠినంగా వ్యవహరించే వారికి ఎదుటి వారి గోడు పట్టనిదవుతుంది. అడుగంటిన మానవత్వం ఎంతోమంది ప్రాణాలను సులభంగా తీస్తున్నట్టు తెలుస్తుంది. నేడు ఇలాంటి పరిస్థితులే కొద్ది చోట్ల కనబడుతూ మనసు లేని రాతి హృదయాలను చూపుతోంది. అలాంటి వారిలో మానవతని నిలిపే ప్రయత్నం చేస్తూ పిల్లలను కరుణ, దయతో వ్యవహరించాలని ఉదాహరణతో ఉత్తరాంధ్ర బాల సాహితీమూర్తులు చక్కటి కథనాలతో, సులభశైలిలో వివరించారు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పాదసూచికలు :

01. వింత చిట్కా ` కె.కె. రఘునందన ` పుట 7

02. విలువల విద్య `10వ తరగతి ` పుట 38

03. విలువల విద్య `8వ తరగతి ` పుట 5

ఉపయుక్త గ్రంథ సూచి :

1.అభ్యుదయ పత్రిక`జూలై 1995` డిజిటల్ లైబ్రేరీ ఆఫ్ ఇండియా

2.ఉత్తరాంధ్ర రచయితలు`ఉత్తరాంధ్ర కథలు,జూలై 2014, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,హైదరాబాద్

3.చిరంజీవి.నార్ల`మన బాల సాహిత్యం,1955,అభ్యుదయ పత్రిక

4.ప్రభావతి గుడివాడ`బాలకథా సాహిత్యం`విద్యావిలువలు,1994,ఆర్ ఆర్ ప్రింటర్స్,గుంటూరు

5.విలువల విద్య`2025,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,అమరావతి,8వ,10వ తరగతులు.